బీఆర్ఎస్‌తో సుభిక్ష పాలన

మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్
ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం
పార్టీ జెండా ఎగురవేసిన
నాయకులు, కార్యకర్తలు

షాద్‌నగర్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

షాద్‌నగర్, ఏప్రిల్27: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో దశాబ్దాల తెలంగాణ ప్రజల కలను నెరవేర్చారని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ అన్నారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని షాద్‌నగర్ బీఆర్ఎస్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. పదేండ్ల పాటు రాష్ట్రాన్ని సుభిక్షంగా పాలించిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కిందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలుపించుకోవాలని పిలుపునిచ్చారు. కేశంపేట, కొందుర్గు, ఫరూఖ్‌నగర్, చౌదరిగూడ, నందిగామ, కొత్తూరు మండలాల్లోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాలను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే పేదలకు న్యాయం

చేవెళ్లటౌన్ : కేసీఆర్ హయాంలోనే పేదలకు న్యాయం జరిగిందని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, రంగారెడ్డి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణా రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, రంగారెడ్డి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణా రెడ్డితో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం అద్భుత ప్రగతి సాధించిందని, అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని చెప్పారు. అమలు కాని హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో చేవెళ్ల అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శివప్రసాద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింటు, డైరెక్టర్లు మహేశ్ యాదవ్, గని, మండల యూత్ అధ్యక్షుడు శేఖర్, మాజీ సర్పంచ్‌లు గణేశ్, శ్రీనివాస్, రామచంద్రయ్య, నాయకులు రామగౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల కోసం పార్టీ పోరాడుతుంది

మొయినాబాద్ : స్వరాష్ట్రం .. స్వపరిపాలన ఉండాలని స్వరాష్ట్రం కోసం పుట్టిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అతి పెద్ద పార్టీగా అవతరించిందని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కోంపల్లి అనంతరెడ్డి అన్నారు. పార్టీ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మండల కేంద్రంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ రాష్ట్రం కోసం పుట్టిన పార్టీ ఉద్యమాలు కొత్త కాదని, ప్రజల తరపున నిలబడి పోరాటాలు చేయడానికి పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని చెప్పారు. పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి నర్సింహగౌడ్, ఉపాధ్యక్షుడు జయవంత్, ఎంఏ రావూప్, సుధాకర్‌యాదవ్, నాయకులు దారెడ్డి వెంకట్‌రెడ్డి, సంజీవరావు, మాజీ ఎంపీటీసీ రవీందర్, పరమేశ్, అంజయ్యగౌడ్, ప్రవీణ్, రామచందర్, అరవింద్, ముజ్జు, మల్లారెడ్డి, మహేశ్‌యాదవ్, చెన్నయ్యయాదవ్, తదితరులు పాల్గొన్నారు. మండల పరిధిలోని ఎన్కేపల్లి, హిమాయత్‌నగర్, రెడ్డిపల్లి, అజీజ్‌నగర్, తదితర గ్రామాల్లో ఎండాను ఆవిష్కరించారు.

పోరాటాలతో రాష్ట్రం ఏర్పాటు

కడ్తాల్ : బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చేసిన ఉద్యమాలు, పోరాటాలతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని జడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో జడ్పీటీసీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి కార్యకర్తలు, పార్టీ అభిమానులకు తినిపించారు. అనంతరం నాగర్‌కర్నూల్ పట్టణంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్వహించిన రోడ్డుషోలో పాల్గొనేందుకు కడ్తాల్ మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు పలు వాహనాల్లో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్ గుప్తా, వైస్ ఎంపీపీ ఆనంద్, ఎంపీటీసీలు గోపాల్, మంజుల, లచ్చిరాంనాయక్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు హరిచంద్‌నాయక్, నాయకులు వీరయ్య, సాయిలు, చంద్రమౌళి, శ్రీనునాయక్, పాండునాయక్, కృష్ణ, అంజి, గణేశ్, సురేశ్, శ్రీకాంత్, రాజశేఖర్, మహేశ్, రమేశ్, వేణు, రాజు, మల్లేశ్, శ్రీశైలం పాల్గొన్నారు.

షాబాద్ : శంకర్‌పల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ నాయకులతో కలిసి శంకర్‌పల్లి ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి బీఆర్ఎస్ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు గోపాల్, పీఏసీఎస్ చైర్మన్ శశిధర్‌రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రాయపోల్‌లో

ఇబ్రహీంపట్నంరూరల్ : ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోల్ గ్రామంలో శనివారం బీఆర్ఎస్‌పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ ఆవిర్భావం సందర్భంగా బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బాలుగౌడ్ గులాబీ జెండాను ఎగురవేశారు. మండల పరిధిలోని దండుమైలారంతో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు.

మొయినాబాద్‌లో..

కడ్తాల్: మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న జడ్పీటీసీ దశరథ్‌నాయక్, నాయకులు

చేవెళ్ల టౌన్: జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

షాబాద్ : శంకర్‌పల్లిలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి తదితరులు

ఆర్టీసీ డిపో ఆవరణలో మొక్కనాటి నీళ్లు పోస్తున్న ఈడీ పురుషోత్తం నాయక్, ఆర్టీసీ అధికారులు

సురక్షిత ప్రయాణాన్ని అందించాలి

టీఎస్ ఆర్టీసీ ఈడీ పురుషోత్తంనాయక్

షాద్‌నగర్, ఏప్రిల్27: ఆర్టీసీ ప్రయాణికులకు సురక్షిత ప్రయాణాన్ని అందించి సంస్థకు ఆదాయాన్ని పెంచేందుకు ప్రతి ఉద్యోగి, కార్మికుడు కృషిచేయాలని టీఎస్ఆర్టీసీ ఈడీ పురుషోత్తంనాయక్ అన్నారు. శనివారం షాద్‌నగర్ డిపో ఆవరణలో డీఎం ఉషా ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రగతి చక్ర త్రైమాసిక అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. త్వరలోనే కొత్త బస్సులు అందుబాటులోకి వస్తాయని, మహబూబ్‌నగర్ రీజియన్‌లోని అన్ని డిపోలకు 240కి పైగా బస్సులు రానున్నాయని చెప్పారు. మహబూబ్‌నగర్ రీజియన్ పరిధిలో 9 డిపోల్లో విధులు నిర్వహిస్తున్న 31 మంది కార్మికులకు ఉత్తమ అవార్డులను అందజేసి అభినందించారు. అనంతరం షాద్‌నగర్ డిపో ఆవరణలో మొక్కలను నాటారు. డిపో గ్యారేజీ కార్మికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్ఎం శ్రీదేవి, డిప్యూటీ ఆర్ఎంలు లక్ష్మీధర్మ, శ్యామల, ఆయా డిపోల డీఎంలు, కార్మికులు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటెయ్యాలి

హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ
సీఐ నరసింహారావు
మేడిపల్లిలో పోలీసుల కవాతు

యాచారం, ఏప్రిల్ 27 : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని మేడిపల్లి గ్రామంలో హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ సీఐ నరసింహారావు ఆధ్వర్యంలో శనివారం సీఆర్పీఎఫ్ బలగాలతో కలిసి పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ నరసింహారావు మాట్లాడుతూ..ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపేందుకు, ఓటర్ల స్వేచ్ఛకు భరోసా కల్పించేందుకు రాచకొండ కమీషనర్ ఆదేశాల మేరకు సమస్యాత్మక గ్రామాల్లో పోలీస్ కవాతును నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కటిన చర్యలు తప్పవన్నారు. గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహించినా, డబ్బు, మద్యం సరఫరా చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్సై నరేశ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

యాచారం మండలం మేడిపల్లిలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

నియోజకవర్గంలో పెరిగిన యువ ఓటర్లు

నాలుగు నెలల వ్యవధిలోనే 12వేల ఓట్లు..

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 26 : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో యువ ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. సుమారు 12వేల ఓట్లు నమోదయ్యాయి. గత అసెంబ్లి ఎన్నికల్లో 3,27,583ఓట్లు ఉండగా, ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల నాటికి 3,39,341ఓట్లకు చేరింది. మండలాల వారీగా యాచారం మండలంలో 59పోలింగ్ కేంద్రాలున్నాయి. మండలంలో 34,304పురుష ఓటర్లుండగా, 24,351స్త్రీల ఓటర్లున్నారు. మంచాలలో 45పోలింగ్ కేంద్రాలకు 20,350పురుషులు, 19,678స్త్రీల ఓటర్లున్నారు. ఇబ్రహీంపట్నం మండలంలో 76పోలింగ్ కేంద్రాలుండగా 35,872పురుషులు, 36,593మంది స్త్రీల ఓటర్లున్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో 163పోలింగ్ కేంద్రాలుండగా, 90201మంది పురుషులు, 87,877స్త్రీల ఓటర్లున్నారు. 30మంది థర్డ్‌జండర్స్ ఉన్నారు.

నాగర్‌కర్నూల్‌కు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

ఆమనగల్లు, ఏప్రిల్ 27 : పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులకు మద్దతుగా బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహిస్తున్న బస్సు యాత్రలో భాగంగా శనివారం సాయంత్రం నాగర్‌కర్నూల్ విచ్చేసిన సందర్భంగా ఆమనగల్లు మున్సిపాలిటీతో పాటు 13 గ్రామపంచాయతీల బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, మాజీ సర్పంచ్ కంబాలపల్లి సాలయ్య, బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ ఖలీల్, కోట పెద్ద శ్రీను, రఘు, జహంగీర్, మత్తయ్య, బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకుడు ప్రసాద్, నాయకులు వెంకటేష్, కిరణ్, యాదయ్య, రంజిత్, రమేశ్‌నాయక్, ఆనంద్, హనీఫ్, గిరి, శివ, శేఖర్ ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

ఇబ్రహీంపట్నంరూరల్, ఏప్రిల్ 26 : మండల పరిధిలోని నాగన్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్‌పార్టీ నాయకుడు కోతురాళ్ల మల్లేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇబ్రహీంపట్నంలోని లిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ సత్తు వెంకరమణారెడ్డి, ఎంపీపీ కృపేష్‌లు ఆయన పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు బుగ్గరాములు, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు జగదీశ్వర్, నాయకులు ఐలయ్య తదితరులున్నారు.

ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

షాద్‌నగర్‌రూరల్, ఏప్రిల్ 27 : ఫరూఖ్‌నగర్ మండలంలోని గ్రామాల్లో వేసవి కాలంలో నీటి ఎద్దడి రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఎంపీపీ ఖాజాఇద్రిస్ అహ్మద్, జడ్పీటీసీ వెంకట్రాంరెడ్డి అన్నారు. షాద్‌నగర్ పట్టణంలోని మండలపరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు..వ్యవసాయం, వైద్య, మిషన్‌భగీరథ, విద్యుత్ తదితర అంశాలపై దృష్టి సారించాలన్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతాలను సైతం ఆదర్శగ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బన్సీలాల్, ఐసీడీఎస్ సీడీపీవో నాగమణి, ఆర్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఈఈ విజయశ్రీ, ఆర్‌అండ్‌బీ డిప్యూటీ ఈఈ రవీంద్రకుమార్, ఎంపీటీసీలు, గ్రామ పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బెట్టింగ్ మనీ కోసం మహిళ హత్య

కారు డ్రైవరే నిందితుడు
నాదర్‌గుల్ వృద్ధురాలు మర్డర్ కేసును
ఛేదించిన ఆదిబట్ల పోలీసులు
వివరాలు వెల్లడించిన
మహేశ్వరం జోన్ డీసీపీ సునీతారెడ్డి

వృద్ధురాలి హత్య కేసులో నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

ఆదిబట్ల, ఏప్రిల్ 27: జల్సాల కోసం ఆన్‌లైన్ బెట్టింగులకు అలవాటు పడి ఓ నిందితుడు వృద్ధ మహిళను హత్య చేసి తన వద్ద ఉన్న బంగారు గాజులు ఎత్తుకెళ్లాడు. మొదటగా ఆ నిందితుడు పోలీసులనే పక్కదారి పట్టించేలా చేశాడు. ఆ మర్డర్ కేసును ఆదిబట్ల పోలీసులు ఛేదించి నిందితుడి అరెస్ట్ చేశారు. శనివారం ఆదిబట్ల పోలీస్‌స్టేషన్‌లో మహేశ్వరం జోన్ డీసీపీ సునీతారెడ్డి విలేకరులకు వివరించారు. జీడిమెట్ల, షాపూర్ మండలం, సంజయ్‌గాంధీనగర్‌కు చెందిన రత్న అశోక్‌రెడ్డి వృత్తిరీత్యా కారు డ్రైవర్. తాను నగరంలోని కొంపల్లిలో ఉండే రజనీ అనే మహిళా వద్ద కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. తాను జల్సాలకు అలవాటు పడి ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగుల్లో డబ్బులు పెట్టి పూర్తిగా నష్టపోయాడు. 7 నెలలుగా తాను డబ్బుల కోసం యం పాకెట్ లోన్ యాప్‌లో రూ.50వేలు, ధని లోన్ యాప్‌లో రూ.75వేలు, సంపత్ లోన్ యాప్‌లో రూ.25 వేలు, ఆక్సిస్ బ్యాంకులో రూ.లక్షా10వేలు లోన్ తీసుకున్నాడు. ఎలాగైనా సులువుగా డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో తాను కారు డ్రైవర్‌గా పని చేసే రజనీ తల్లి గడ్డం కళావతి(76) నాదర్‌గుల్‌లో తన వ్యవసాయ పొలంలో ఒక్కరే ఒంటరిగా నివాసం ఉండేది. తనపై ఉన్న బంగారు నగలుపై అశోక్‌రెడ్డి కన్ను పడింది. వాటిని ఆ నగలను దొంగిలించాలని రెండు నెలలుగా పథకం వేసుకున్నాడు. కాగా, ఈ నెల 17వ తేదీన తన మోటర్ సైకిల్‌పై నాదర్‌గుల్‌లో ఉండే కళావతి ఉండే నివాసానికి వచ్చాడు. ఆ రోజు సాయంత్రం వరకు అక్కడే ఉండి వ్యవసాయ పొలంలో పని చేసి కూలీలు వెళ్లిన తరువాత రాత్రి 9:30గంటలకు కళావతి ఉండే రూమ్‌లోకి వెళ్లి బంగారు గాజులు లాక్కొనేందుకు ప్రయత్నించాడు. దీంతో ఆమె ఎదురుతిరుగడంతో ఆమె ముఖంపై దుప్పటి పెట్టి ఊపిరి ఆడకుండా చేసి హత్య చేశాడు. ఆమె చేతికి ఉన్న బంగారు గాజులు తీసుకొని పరారయ్యాడు. గాజులను తనకు తెలిసిన ప్రగతినగర్‌కు చెందిన మంజూలారెడ్డి ద్వారా అమీర్‌పేటలోని బెనకా గోల్డ్ కంపెనీలో అమ్మి వచ్చిన రూ.3లక్షల96వేలు తీసుకుని ఆ డబ్బును సైతం క్రికెట్ బెట్టింగ్‌లో పెట్టి పూర్తిగా నష్టపోయాడు. అప్పటి వరకు వృద్ధురాలు మృతిపై పలు అనుమానాలు వ్యక్తం కావడంతో మృతురాలు కుమారుడు గడ్డం రాజశేఖర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేశామన్నారు. సీసీ పుటేజీ ఆధారంగా విచారించడంతో మృతురాలి కన్న కూతురు వద్ద డ్రైవర్‌గా పనిచేసే రత్న అశోక్‌రెడ్డి నిందితుడిగా పోలీసులు గుర్తించారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. బంగారు గాజులు త్వరలోనే స్వాధీనం చేసుకుంటామన్నారు. ఈ కేసును ఛేదించిన ఎస్ఐ రాజు, కానిస్టేబుళ్లు సందీప్, శివచంద్రలను డీసీపీ అభినందించారు. సమావేశంలో ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు, సీఐ రాఘవేందర్‌రెడ్డి, ఎస్ఐ రాజు, కృష్ణయ్య పాల్గొన్నారు.

జైలుకు వెళ్లినా.. మారని నిందితుడి తీరు..

తాళం వేసిన ఇండ్లే టార్గెట్.. దొంగతనాలకు
పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్
26లక్షల విలువ చేసే బంగారం, సిల్వర్ స్వాధీనం
వివరాలు వెల్లడించిన మహేశ్వరం డీసీపీ సునీతారెడ్డి

ఆదిబట్ల : తాళం వేసిన ఇండ్లే టార్గెట్‌గా ఎంచుకుని దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్తుడిని ఆదిబట్ల పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం ఆదిబట్ల పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేశ్వరం జోన్ డీసీపీ సునీతారెడ్డి వివరాలు వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లా మరకల్ మండలం జన్నారం గ్రామానికి చెందిన ముద్దంగి భీమేష్ తల్లిదండ్రులు చనిపోవడంతో గ్రామం నుంచి హైదరాబాద్‌కు వచ్చి కూలి పని చేసుకుని బ్రతికేవాడు. వ్యసనాలకు అలవాటుపడి కూలితో వచ్చిన డబ్బులు సరిపోకపోవడంతో సులువుగా డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో 2019 సంవత్సరం నుంచి దొంగతనాలు చేయడం ప్రారంభించాడు. ఇండ్ల ముందున్న పార్కింగ్ చేసిన బైకులను దొంగలించి, తాళం వేసిన ఇండ్లను ఎంచుకుని దొంగతనం చేసేవాడు. షాద్‌నగర్, జడ్చర్ల, కల్వకుర్తి, మహబూబ్‌నగర్ రూరల్, అబ్జల్‌గంజ్, పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఇప్పటి వరకు 20 దొంగతనాలు చేసిన ఘటనల్లో కేసులు నమోదయ్యాయి. గతంలో తాను చేసిన నేరానికి మహబూబ్‌నగర్ జైల్‌కు వెళ్లి ఇటీవల విడుదల అయ్యాడు. అయినా తీరు మారని అతడు హైదరాబాద్‌లోని నాంపల్లి ఏరియాలో బైక్ దొంగతనం చేశాడు. ఆదిబట్ల, ఇబ్రహీంపట్నం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ల పరిధిలోని ఇండ్లలో దొంగతనాలకు పాల్పడ్డాడు. శనివారం తెల్లవారుజామున 3గంటల సమయంలో తాను దొంగిలించిన మోటర్ బైక్‌పై నాగార్జున సాగర్ హైవేపై వెళ్తుండగా మన్నెగూడ వద్ద ఆదిబట్ల పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టగా నిందితుడు పారిపోవడానికి ప్రయత్నించాడు. వెంటనే పోలీసులు అతడిని పట్టుకుని విచారించారు. దీంతో తాను తాళం వేసిన ఇండ్లలో దొంగతనాలు చేశానని అంగీకరించాడు. నిందితుడి నుంచి రూ.26లక్షల విలువ చేసే 296.16 గ్రాముల బంగారం, 2000 గ్రాముల వెండి, రూ.58వేల నగదును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితుడిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామన్నారు. సమావేశంలో ఇబ్రహీంపట్నం ఏసీపీ కె.పి.వి రాజు, సీఐ రాఘవేందర్‌రెడ్డి, ఎస్ఐలు కృష్ణయ్య, రాజులు పాల్గొన్నారు.

ఉదయమే పని ప్రదేశాలకు చేరుకోవాలి

11గంటల వరకే పనులు చేపట్టాలి
ముకునూరులో ఉపాధిహామీ పనులు పరిశీలించిన
పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ రవీందర్

ఇబ్రహీంపట్నంరూరల్, ఏప్రిల్ 26 : కూలీలు సూర్యోదయానికి ముందే పని ప్రదేశాలకు చేరుకోవాలని, ఉదయం 11గంటల వరకు పనులు ముగించుకునేలా ఉపాధిహామీ అధికారులు చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ సూచించారు. శనివారం ఇబ్రహీంపట్నం మండలం ముకునూరు గ్రామంలో కొనసాగుతున్న ఉపాధిహామీ పనులను ఆయన పరిశీలించి కూలీలతో మాట్లాడారు.. కూలీలకు పని ప్రదేశంలోని సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పని ప్రదేశంలో తాగునీరు, మెడికల్‌కిట్టు వంటి సౌకర్యాలపై కూలీలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కూలీలకు రూ.300 చెల్లిస్తున్నందున కనీస వేతనం వచ్చే విధంగా పనులు సరైన కొలతలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో శ్రీలత, అడిషనల్ డీఆర్‌డీవో సుభాషిని, ఏపీడీ సక్రియానాయక్, ఏపీవో తిరుపతాచారి, ఈసీ రవికుమార్, సాంకేతిక సహాయకులు ఇందిరా, క్షేత్రస్థాయికులు లింగస్వామి, పంచాయతీ కార్యదర్శి దాసుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీల్లో మొక్కలు సంరక్షించాలి

మండల పరిధిలోని ముకునూరు గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీల్లోని మొక్కలను ఆయన పరిశీలించారు. మొక్కలకు ఎప్పటికప్పుడు సక్రమంగా నీరందించాలని సిబ్బందిని ఆదేశించారు. వర్షాలు కురిసే నాటికి మొక్కలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని కోరారు. మొక్కల పెంపకంలో జాగ్రత్తలు పాటించకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఉదయం వేళల్లో పనులు చేపట్టాలి

మంచాల : ఉపాధి హామీ పథకం పనులను ఉదయం ఆరు గంటల నుంచే చేపట్టేలా అధికారులు చూడాలని పంచాయతీ డిప్యూటీ కమిషనర్ రవీందర్ అన్నారు. శనివారం మంచాల మండలం తాళ్లపల్లిగూడ గ్రామంలో ఉపాధిహామీ పథకం ద్వారా కూలీలు చేస్తున్న పనులను ఆయన నేరుగా వెళ్లి పరిశీలించారు. అనంతరం ఆయన అక్కడ ఉన్న కూలీలతో మాట్లాడుతూ.. ఎండలు తీవ్రంగా ఉండడంతో కూలీలు ఉదయం సమయంలోనే పనులు చేపట్టాలన్నారు. అధికారులు సూచించిన కొలత ప్రకారం పనులు చేయాలని కోరారు. ఎన్ఆర్ ఈజీఎస్‌లో పనిచేసే ప్రతి కూలీకి ప్రతి రోజూ రూ.300 వరకు వేతనం పొందవచ్చునని, ప్రతి వారం ఉపాధి డబ్బులు వారి ఖాతాల్లో జమచేస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఆగపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి అక్కడ రికార్డులను ఆయన పరిశీలించారు. గ్రామంలో ఇంటి నిర్మాణాలకు తప్పనిసరిగా పంచాయతీ అనుమతులు తీసుకునే విధంగా చూడాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా అక్రమ లేఅవుట్లు ఏర్పాట్లు చేసినట్లైతే వెంటనే వాటిని గుర్తించి తొలగించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పీడీ శ్రీలత, ఏపీడీ సక్రియానాయక్, ఎంపీడీవో బాలశంకర్, డీఎల్‌పీవో సంధ్య, ఏపీవో వీరాంజనేయులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.


తాగునీటి సౌకర్యంపై ఆరా తీస్తున్న పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ రవీందర్

పకడ్బందీగా ఉపాధి పనులను నిర్వహించాలి

యాచారం, ఏప్రిల్27: పకడ్బందీగా ఉపాధి హామీ పథకం పనులను నిర్వహించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి నరేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గడ్డమల్లాయగూడ, తులేఖుర్ధు గ్రామాలలో శనివారం ఆయన పర్యటించారు. ఫీల్డ్ అసిస్టెంట్‌లతో మాట్లాడి కూలీలు చేపడుతున్న పనులపై ఆరా తీశారు. పంచాయతీ రికార్డులు, నర్సరీలో మొక్కల పెంపకాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి పనుల్లో అవకతవకలు ఉన్నా సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లు తమ విధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీవో లింగయ్య, ఈసీ శివశంకర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు లత, దీపిక, సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

చేవెళ్లటౌన్, ఏప్రిల్ 27: ఓటు వజ్రాయుధం లాంటిదని చేవెళ్ల మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అవుసుల పుష్పలత అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో ఓటర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో మహిళా సం